మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ఎమ్మెల్యేను సన్మానించి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

విద్యా హబ్‌గా నాగర్‌కర్నూల్‌ను తిర్చిదిద్దుతా : ఎమ్మెల్యే

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 19 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే డా॥.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాధవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచాక నాలుగైదు సార్లు సందర్శించానన్నారు. 1967లో ప్రారంభమైన ఈ కళాశాల దుస్థితి నన్ను కలచి వేసిందన్నారు. దీంతో మంచి భవన నిర్మాణం చేపట్టాలని నిర్ణయించుకొని, ఒక్కమాట చెప్పగానే మన నాగర్‌కర్నూల్ జిల్లా ముద్దు బిడ్డ ముఖ్యమంత్రి వర్యులు ఎ.రేవంత్ రెడ్డి రూ.9కోట్లు మంజూరు చేశారన్నారు. ఇందు కోసం సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతున్నాన్నారు. కళాశాలకు నిధుల మంజురుతో పాటుగా వర్క్ ఆర్డర్ కూడా రిలీజ్ అయ్యిందన్నారు. కళాశాల డిజైన్ అన్ని రకాల సౌకర్యాలతో ఉండేలా రూపొందిస్తామన్నారు. జిల్లాలో ఎక్కడ లేని విధంగా కళాశాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయ్యిందని,ఏ చదువైనా నాగర్‌కర్నూల్‌లో చదివేలా విద్యా కేంద్రాలను ఏర్పాటు చేపడతామన్నారు. అనంతరం లెక్చరర్లు, విద్యార్థులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ నోడల్ అధికారి వెంకటరమణ, లెక్చరర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

భూసేకరణ పనులు వేగవంతం చేయాలి : కలెక్టర్

ఇరిగేషన్ అధికారులతో సమావేశమైన జిల్లా కలెక్టర్

వనపర్తి,జూన్ 19 ప్రభాతవార్త : మహాత్మా గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ పాల మూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు సంబంధించిన కాలువల భూసేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదే శించారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల భూ సేకరణ పై గురువారం సాయంత్రం కలెక్టర్ తన చాంబర్లో ఇరిగేషన్ రెవెన్యూ సర్వే అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ కేటగిరి (ఎ) కింద ఉన్నటువంటి భూసేకరణను సత్వరమే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఘనపూర్ మండలంలోని షాపూర్ గ్రామపరిధిలో 28ఎకరాలు, మల్కాపూర్‌లో 8.35 ఎకరాలు, బుద్ధారం గ్రామపరిధిలో 109ఎకరాల భూసేకరణకు సంబంధించి వారం రోజుల్లో అవార్డు పాస్ చేయాలని ఆదేశించారు. రేమద్దుల గ్రామ పరిధిలో 6 ఎకరాలు, గణప సముద్రంలో 388 ఎకరాలకు ఎంజాయ్మెంట్ సర్వే 10 రోజుల్లో పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని సర్వే అధికారిని ఆదేశించా రు. అదేవిధంగా గోపాలపేట మండలం పోల్కే పహాడ్, దత్తయపల్లిలో 12.87 ఎకరాలకు త్వరగా అవార్డు పాస్ చేసే విధంగా చర్యలు తీసు కోవాలని సూచించారు. భూసేకరణలో ఉన్న స్ట్రక్చర్ లను గుర్తించి వాటి వ్యాల్యూషన్ వివరాలు సమర్పించాలని ఆర్‌డబ్ల్యూఎస్, ఉద్యాన వన శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదన పు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, కార్యనిర్వాహక ఇంజనీరు మధుసూదన్, ఆర్‌డబ్లుఎస్ఈఈ మేఘా రెడ్డి, ఇరిగేషన్ డిఈలు, ఏ. ఈలు, జి సెక్షన్ సూపరిండెంట్ మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రసా భాసగా పెబ్బేర్ రోడ్డు వైండింగ్ ఇండ్ల కూల్చివేత

మున్సిపల్ అధికారులు, పోలీసుల సమన్వయంతో ప్రారంభం

రోడ్డు పనులను అడ్డుకుంటున్న ఇండ్ల యజమానులు

పెబ్బేరు,జూన్ 19 ప్రభాతవార్త : పెబ్బేర్ పట్టణంలో గత కొన్ని రోజుల కింద ఆగిపోయిన పెబ్బేరు వనపర్తి రోడ్డు పనులు గురువారం మున్సిప ల్ అధికారులు పోలీసులకు సమన్వయంతో మళ్లీ పనులు మొదలయ్యా యి. అయినా ఇంటి యజమానులకు చాలా సార్లు నోటీసులు ఇచ్చిన స్పందించకపోవడంతో గురువారం పోలీసుల సాయంతో జెసిబి తీసుకొ చ్చి ఇళ్లతొలగింపు ప్రారంభించారు.ఇండ్ల యజమానులు -మిగతా4లో..

కనివిని ఎరుగని రీతీలో .. నర్వ అభివృద్ధి

- జిల్లాలోనే నర్వ మండలాన్ని అగ్రగామిగా నిలుపుతా
- కాంగ్రెస్ గెలవకముందు నర్వ ఎలా ఉంది ఇప్పుడు ఎలా ఉంది
- నర్వ మండలానికి 450 ఇండ్లు ఇచ్చాను ఇంకా 200 ఇండ్లైన ఇస్తాను..
- పట్టాలు పంపిణి చేసిన 139 ఇండ్లకు 107 కోట్లు కేటాయింపు
- ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణి కార్యక్రమంలో మంత్రి డా. వాకిటి శ్రీహరి

మాట్లాడుతున్న మంత్రి వాకిటి శ్రీహరి

నర్వ, జూన్ 19 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లాలోనే నర్వ మండలా న్ని కని విని ఎరుగని విధంగా అన్ని విధాలుగా అభివృద్ధి పరిచి మండ లాన్ని అగ్రగామిగామిగా నిలుపుతానని రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమా బివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం నర్వ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇల్ల పట్టాల పంపిణి కార్యక్రమంలో మంత్రి పాల్గొని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదా రులకు పట్టా సర్టిఫికెట్‌లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాకముందు నర్వ ఎలా ఉండే 18 నెలల్లో అభివృద్ధి చెరిగిన తర్వాత నర్వ ఎలా ఉందని మండల ప్రజ లు పరిశీలించాలన్నారు. మట్టి గడ్డ ప్రాంతాలైన జంగం రెడ్డిపల్లి, పాతర్చే డ్,కన్మనూరు గ్రామాలకు ఉన్న సాగునీటి ఇబ్బందులను గుర్తించి జంగం రెడ్డిపల్లి వద్ద ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేసేందుకు 57 కోట్ల నిధులను మందూరి తీయించడం జరిగిందన్నారు. అదేవిధంగా మండల యువకులు క్రీడాకారులు ఆటలాడుకునేందుకు వివిధ రకాల ప్లాట్‌లలో ఆటలు ఆడటానికి చూసి మండలానికి ఒక క్రీడా మైదానం ఏర్పాటు చేయాలనే సంకల్పంతో మక్తల్ నియోజకవర్గం లో ఉన్న విధంగా 5.20.ఎకరాల అధిక విస్తీర్ణంలో మండల కేంద్రంలోని జాంద్రగుట్ట వద్ద క్రీడా మైదానం ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. మైదాన ఏర్పాటు కోసం అథారిటీ చైర్మన్ రూ.60 లక్షలను కూడా మంజూరు చేయించడం జరిగింది. త్వరలోనే పనులను ప్రారంభించి క్రీడ మైదానాన్ని తీసుకువస్తామన్నారు. నర్వ మండలానికి 450 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, అవసరమైతే ఇంకా 200 ఇండ్లను ఇవ్వడానికైనా సిద్ధంగా ఉన్నా అన్నారు. ఎవరైతే ఇండ్లపైన తార్పాలిన్ వేసుకుని ఉన్నవారు, ఇల్లు ఉన్నవారు, మట్టి మిద్దెలు ఉన్నవారు ఉన్నారో వారందరికీ ఇండ్లను ఇస్తామన్నారు. లబ్ధిదారులు ఏ పార్టీ వారైనా బిజెపి అయినా, బిఆర్ఎస్ అయినా సిపిఎం అయినా, బీఎస్పీ అయినా సరే అర్హత కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చి గౌరవిస్తామన్నారు. నూటికి నూరు శాతం నర్వ మండలంలో అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్ళను ఇస్తామన్నారు. మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన 139 ఇండ్లకు 107 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందన్నారు. ఇండ్ల పట్టాలను పొందిన ప్రతి ఒక్కరూ తక్షణమే పనులను ప్రారంభించి ఇండ్లను పూర్తి చేసుకోవాల న్నారు. ఇండ్లను పూర్తిచేసుకుని గృహప్రవేశానికి ఇందిరమ్మ ఇళ్లలో భోజ నం చేయాలన్నారు. అధికారులు ఇండ్లను పరిశీలించి ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేస్తూ బిల్లులను అందజేస్తారన్నారు. గృహ నిర్మాణ లబ్ధిదారులు గ్రామంలో గ్రామపంచాయతీ నుండి అనుమతి పొంది పంచా యతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ముగ్గు వేసుకుని పనులను ప్రారంభిం చుకోవాలన్నారు. అనంతరం మరికల్ మండల పరిధిలోని కన్మనూర్, జిన్నారం,చిత్తనూరు,ఎక్లాస్ పూర్ గ్రామాల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను,సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి కాపీలను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. అంతకుముందు మంత్రి హోదాలో మొట్ట మొదటిసారిగా నర్వ మండలానికి రావడంతో మండల నాయకులు కార్యక ర్తలు ఘనంగా స్వాగతం పలికారు. బయట ఆంజనేయ స్వామి దేవాల యంలో పూజలు నిర్వహించి అక్కడి నుండి ర్యాలీగా వస్తు అంబే ద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అక్కడినుండి ఎంపీ డీవో యాత్రగా బయలుదేరి పట్టాల పంపిణీ కొరకు నిర్వహించిన కార్యక్ర మంలో పాల్గొన్నారు. మంత్రిని వివిధ సంఘాల నాయకులు, పూలమాల లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంచిత్ అగర్వాల్, జడ్పీ సీఈవో శైలేష్, పంచా యతీరాజ్, ట్రాన్స్కో ఎస్ఈలు, హౌసింగ్ పీడీ,కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్య క్షుడు చెన్నయ్య సాగర్,రాష్ట్రనాయకులు పోలీస్ చంద్రశే ఖర్ రెడ్డి, నంగి దేవేందర్ రెడ్డి, రఘురాం శివంత్ రెడ్డి, జిల్లా నాయకులు కృష్ణారెడ్డి, జగదభి రామ్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శరణప్ప, వివేకవర్ధన్ రెడ్డి, అశోక్ గౌడ్, తాసిల్దార్ మల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివా సులు, వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన మంత్రి

అభివృద్ధిలో జిల్లా ముందడుగు

- ప్రజల జీవన నైపుణ్యాలు పెంచేలా సంక్షేమ పథకాలు అమలు
- చెంచు గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వాల ప్రత్యేక శ్రద్ధ
- జిల్లా కలెక్టర్, ఎస్పీని, కలిసిన ట్రైనీ ఐఏఎస్ అధికారుల బృందం,

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 19 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా అభివృద్ధిలో పథంలో ప్ర యాణిస్తుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం నాగర్‌క ర్నూల్ జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో తెలంగాణ దర్శ న్‌లో భాగంగా 2024 బ్యాచ్‌కు చెందిన సలోని చౌబ్రా, హర్ష్ చౌదరి, కరోలియన్ చింగ్ తిన్నవి, కొయ్యడ ప్రణయ్‌కుమార్‌లు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతో షలను ట్రైనీ ఐఏఎస్ అధికారుల బృందం కలిశా రు. ఈ సందర్భంగా ట్రైనీ ఐఏఎస్‌లు జిల్లాలో అటవీ ప్రాంతంలో జీవిస్తున్న చెంచు ప్రజల జీవన విధానం వారి విద్య, వైద్యం, ఆదాయ వనరుల నిర్వహణ, జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో, ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాలు, స్కూలులు, అంగన్వాడీ కేంద్రాలు, రైతు వేధికలు, నీటి ప్రాజెక్టులు, తదిత ర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసినట్లు, పర్యటనలో ఎదురైన విషయాలను జిల్లా కలెక్టర్‌కు

ట్రైనీ ఐఏఎస్‌లకు జిల్లా స్థితిగతులను వివరిస్తున్న జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ

దృష్టికి తీసుకొచ్చారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూలు జిల్లాలో రాష్ట్ర ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ట్రైనీ అధికారులకు సమగ్రంగా వివరించారు. సాగునీటి ప్రాజెక్టుల పురోగతి, రైతు రుణమాఫీ అమలు, గి రిజన రైతులకు ప్రత్యేక పథకాల విధానం, ఇందిర మ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి వంటి అంశాలను స్పష్టంగా వివరించారు. పథకాల అమలులో సమ న్వయం,పారదర్శకత, ప్రజలతో భాగస్వామ్యంపై, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణ పురోగతిని వివరించడంతో పాటు,రైతులకు సాగునీరు అందుబాటులోకి రావ డం ద్వారా వారి స్థాయి మెరుగుపడుతుందని చెప్పారు. రైతు రుణమాఫీ పథకం అమలుతో ఆర్థిక భారం తగ్గుతుందని, దీనివల్ల వ్యవసాయ ఉత్పత్తి మీద నమ్మకం పెరుగుతోందని జిల్లా కలెక్ట ర్ వివరించారు. గిరిజన రైతుల అభివృద్ధికి తీసు కొచ్చిన ఇందిరా సౌర గిరి జల -మిగతా4లో..

భూ సమస్యలను పరిష్కరించాలి

ప్రతి దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

రెవెన్యూ సదస్సును సందర్శించిన కలెక్టర్ విజయేందిర బోయి

చిన్నచింతకుంట, జూన్ 19 ప్రభాతవార్త : భూ సమస్యలపై రెవెన్యూ సదస్సుకు వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు సూచించారు. గురువారం మండలంలోని ఆమ్మాపూర్ గ్రామ పంచాయతీలో -మిగతా4లో..

రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్

బీచుపల్లి ఆంజనేయస్వామిని దర్శించుకున్న మంత్రి దామోదర రాజనర్సింహ

ఇటిక్యాల, జూన్ 19 ప్రభాతవార్త : మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలో గల బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయానికి గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ బీచుపల్లి కి చేరుకోగా వారికి జిల్లా కలెక్టర్ బి. యం సంతోష్. అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు అర్చకులు స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఎర్రవల్లి లోగల పదవ బెటాలియన్ గెస్ట్ హౌస్‌కు మంత్రి దామోదర రాజనర్సింహ చేరుకోగా పోలీసుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్‌ని ఏర్పాటు చేశారు. అంతేకాక మంత్రికి వస్తుండడంతో అలంపూర్ సిఐ రవిబాబు, శాంతినగర్ సిఐ టాటా బాబు, ఇటిక్యాల ఎస్సై వెంకటేష్, పలువురు ఎస్సైలు పోలీసుల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ, జిల్లా వైద్యాధికారి సిద్ధప్ప, డిఎస్పీ మొగలయ్య, గద్వాల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నల్ల హనుమంతు, నాయకులు గట్టు తిమ్మప్ప, గడ్డం కృష్ణారెడ్డి, జంబు రామన్ గౌడ్, తహసీల్దార్ నరేష్, డా. ప్రసూన రాణి. రాధిక. ఎంపీవో ఆంజనేయ రెడ్డి. ఆర్ఐలు షఫీర్, శ్రీనివాసులు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తల, ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పూజలు చేసిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

బీచుపల్లిలో మంత్రికి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్



జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు సీజనల్ వ్యాధులు అమాంతంగా పెరిగిపోయాయి. వాతావరణ మార్పుల వల్ల పిల్లలు, పెద్దలు విష జ్వరాల భారిన పడుతున్నారు. సీజనల్ వ్యాధులపట్ల ప్రజల అవగాహన కలిగి ఉండాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలని, వ్యాధులు ప్రభలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

- రోజురోజుకు పెరుగుతున్న సీజనల్ వ్యాధులు
- జాగ్రతలు పాటించాలి అంటున్న వైద్యులు
- వ్యాధి నివారణ చర్యలు చేపట్టాలంటున్న ప్రజలు

నారాయణపేట ప్రతినిధి, జూన్ 19 ప్రభాత వార్త : జిల్లాలో ప్రభుత్వ పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో డెంగ్యూ బూచి వైరల్ ఫీవర్, టైఫాయిడ్, డెంగ్యూ కేసులు క్రమక్రమంగా పెరుగుతున్నాయి. అలాగే పలు మండలాలు, గ్రామాల్లో పదుల సంఖ్యలో డెంగ్యూ కేసులు పెరుగుతున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రోజు రోజుకు సీజనల్ వ్యాధులు పెరుగున్నప్పటికి ఈ నెలలో కేసులు నమోదు సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఇటీవలి కాలంలో అధికంగా వివిధ జ్వరాల కేసులు నమోదైనట్లు వైద్యాధికారులు చెబుతున్న సమాచారం. కాగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేరుతున్న రోగుల ఎప్పటికప్పుడు వివరాలను జిల్లా వైద్యఆరోగ్య శాఖకు అందిస్తున్నారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ఎక్కువశాతం దోమలు , ఈగలు వ్యాప్తి చెంది మలేరియా, డెంగీ, చికున్ గున్యా, టైఫాయిడ్, డయేరియా వంటి వ్యాధులు ప్రబలుతాయి. ఈ వ్యాధులన్నింటిని అరికట్టాలంటే ప్రజల్లో జిల్లా మలేరియా విభాగం ద్వారా అవగాహన పెంచితే వ్యాధిని అరికట్టవచ్చు.. దోమల నివారణ కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుంది. అలాగు అర్బన్ మలేరియా సిబ్బంది ద్వారా నీటి కుంటలు, మురుగు కాల్వలు, పాడుబడిన నీటి గుంటల్లో దోమల నిర్మూలన కోసం మందులను స్ప్రే చేయాలి. డెంగీ , మలేరియా కేసులు నమోదైన ప్రాంతాల్లో బాధితుల ద్వారా రక్త నమూనాలను సేకరించి వ్యాధులు నిర్ధారణ చేయాల్సి ఉంటుంది . జిల్లా వ్యాప్తంగా ఎక్కడ డెంగీ మలేరియా కేసులు నమోదైనా మలేరియా సిబ్బంది అక్కడికి వెళ్లి వ్యాధుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. అంతేగాక అవగాహన సదస్సులు ఏర్పాటు ముమ్మరం చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం వానాకాలం సీజన్ ప్రారంభమై జిల్లాలో అక్కడక్కడ డెంగీ , మలేరియా కేసులు నమోదవుతున్నాయి. ప్రభుత్వం అధికారులు స్పందించి వెంటనే జిల్లా మలేరియా అధికారితో జిల్లాలో సీజనల్ వ్యాధులు అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా ప్రజలు కూడా కొన్ని జాగ్రతలు పాటించడం సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చు అని వైద్యులు తెలిపారు.

సీజీనల్ వ్యాధులకు నివారణ మార్గాలు..

తినే ఆహారం, నీరు శుద్ధమైనదే వాడాలి. చేతులు తరచూ సబ్బుతో కడుక్కోవాలి. రోడ్డుపై అమ్మే ఆహారం తినకపోవడం ఉత్తమం టాయిలెట్ వినియోగం తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. దోమ కాటు నివారణ కోసం దోమ తెరలు వాడటం మంచిది. పోషకాహారం తీసుకోవడం హెపటైటిస్ ఏ వ్యాక్సిన్ తీసుకోవడం సరిపోతుంది. రోగులు దగ్గినప్పుడు మాస్క్ వాడటం వల్ల ఇతరులకు వ్యాధి వ్యాప్తి చెందకుండా అరికట్ట వచ్చు హెపటైటిస్ లక్షణాలు కొన్నిసార్లు స్వల్పంగా ఉండవచ్చు. కొన్ని వారాల తర్వాత స్పష్టంగా కనిపించవచ్చు. అలసట, జ్వరం, ఆకలి లేకపోవడం, మలబద్ధకం లేదా విరేచనాలు, కడుపులో నొప్పి , గోధుమ వర్ణ మూత్రం చర్మం మరియు కళ్లపై పచ్చబచ్చ (జాండిస్)వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే దగ్గర్లోని డాక్టరిని సంప్రదించాలి.

డా.గందే కార్తీక్ సీనియర్ రెసిడెంట్ ప్రభుత్వ మెడికల్ కళాశాల

భూత్పూర్ కేజీబీవీలో6వ తరగతి

ప్రవేశానికి క్యూ కట్టిన తల్లి దండ్రులు

బారులు తీరిన విద్యార్థినులు,వారి తల్లితండ్రులు

భూత్పూర్,జూన్ 19,ప్రభాతవార్త : ప్రభుత్వం విద్యార్థిని,విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు,సదుపాయాల దృష్ట్యా కేజీబీవీ,గురుకులాల్లో చేరేందుకు విద్యార్థులు ఆసకిత కనబరుస్తున్నారు.విద్యార్థుల తల్లి తండ్రులు కూడా ప్రభుత్వ హాస్టళ్లలో తమ పిల్లల్ని చేర్పించేందుకు శ్రద్ధచూపుతు న్నారు. ఇదేక్రమంలో భూత్పూర్‌లోని బాలికల ఆశ్రమపాఠశాల కస్తూరీబా బాలికల విద్యా (కేజీబీవీ) కేంద్రంలో చేరేందుకు విద్యార్థినులు చాలా ఆసక్తి కనబరుస్తున్నారు. గడచిన నెల రోజుల నుంచే విద్యార్థినుల సందడి నెలకొంది.బీద విద్యార్థినులు,సెమీ ఆర్ఫన్ విద్యార్థి నులకు తొలి ప్రాధాన్యతనిస్తూ మిగిలిన సీట్లలో బీపీఎల్ కింద ఉన్న పేద విద్యార్థినులకు అవకాశం కల్పిస్తున్నారు.అయితే భూత్పూర్‌లోని కస్తూరీబా బాలికల ఆశ్రమపాఠశాల(కేజీబీవీ)లో ఆరోతరగతిలో కేవలం 33సీట్లు మాత్రమే ఉండగా, ఇప్పటివరకు 126అభ్యర్థనలు అందాయని కేజీబీవీ ఎస్ఓ ప్రశాంతి మీడియాతో వివరించారు. ఇందులో 16సీట్లు అర్హతలున్న సెమి అర్ఫన్ విద్యార్థినులకు అవకాశం కల్పిస్తున్నట్లు ప్రశాంతి తెలిపారు.ఆరో తరగతిలో ప్రవేశం పొందగోరే విద్యార్థినుల తల్లితండ్రులు ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని ఆరో తరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు.

లోన్ బీమాతో సంఘ సభ్యులకు ధీమా

స్త్రీ నిధి మేనేజర్ పి. విక్రమ్ కుమార్

బిజినేపల్లి, జోన్ 19 ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న లోన్ బీమా, ప్రమాద భీమా పథకాలు స్వయం సహాయక సంఘ సభ్యులకు ధీమాను కల్పిస్తున్నాయని నాగర్ కర్నూలు స్త్రీనిది మేనేజర్ పి.విక్రమ్ కుమార్ అన్నారు. గురువారం పోలేపల్లి గ్రామంలో మహిళా సంఘ సభ్యులతో భీమా పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్త్రీనిది మేనేజర్ మాట్లాడుతూ మహిళా సంఘాల లోని సభ్యులు స్త్రీనిది, బ్యాంక్ లింకేజ్ రుణం పొంది సహజంగా మరణించినట్లయితే ఆ రుణం మరణించిన సభ్యురాలు కుటుంబానికి, సంఘానికి భారంగా మారకుండా బీమా సదుపాయం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. అదేవిధంగా స్వయం సహాయక సంఘంలో సభ్యురాలుగా ఉండి ప్రమాదవశాత్తు మరణించిన సభ్యురాలికి గరిష్టంగా 10 లక్షల వరకు భీమాను ప్రభుత్వం కల్పిస్తున్నట్లు చెప్పారు. లోన్ బీమా ప్రమాద బీమా పథకాలకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి స్త్రీనిది ద్వారా బీమా మొత్తం అందజేస్తుందని వివరించారు. అనంతరం పలు సంఘాలలోని సభ్యులకు జీవనోపాధి రుణాలు మంజూరు చేశారు. కార్యక్రమంలో వివోఏ రామ్ చందర్, పలు మహిళా సంఘాల లీడర్లు ,సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు

భూత్పూర్,జూన్ 19,ప్రభాతవార్త : ఏఐసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాహుల్‌గాంధీ 55వ జన్మదిన వేడుకలు గురువారం భూత్పూర్‌లో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి పరస్పరం స్వీట్లు పంచి పెట్టుకున్నారు.దేశ్‌కి నేత రాహుల్ అంటూ నాయకులు నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి,మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు హరియా నాయక్,మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రావులపల్లి మొల్లర నర్సింహులు,మండల కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు జైదు శ్రీనివాసులు,పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు ఆగిరి రవి,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌కుమార్‌గౌడ్‌తో పాటు నాయకులు బోరింగ్ నర్సింహులు,గడ్డం ఎల్లప్ప,ముని స్వామి, వడ్డె శ్రీనివాసులు,దెంది లక్ష్మికాంత్‌రెడ్డి,రవీందర్‌రెడ్డి, వెంకటేష్,కిట్టురెడ్డి,రాంరెడ్డి,మాసగౌడ్,టీవీ రెడ్డి,ఆఫ్రోస్,జమీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు

సర్వే భూములను పరిశీలిస్తున్న దృశ్యం

మానవపాడు,జూన్ 19 ప్రభాతవార్త : ఉండవల్లి మండల పరిధిలోని పుల్లూరు గ్రామ పంచాయతీ శివారులో ఉన్న అలంపూర్ చౌరస్తాలో 250/సి సర్వే నంబరు గల ప్రభుత్వ సీలింగ్ భూముల్లో కొందరు అక్రమంగా ఇంటి నిర్మాణాలు,ఇతర హోటళ్లు వంటి కట్టడాలు చేపడుతున్నారు. ఈ విషయమై గతంలో కొందరు దళిత సామాజిక వర్గాలకు చెందిన వారు స్థానిక తహసిల్దార్‌కు జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఎట్టకేలకు రెవెన్యూ అధికారుల స్పందించి గురువారం అలంపూర్ చౌరస్తాలోని ప్రభుత్వ భూములు పరిశీలించారు. తాహసిల్దార్ ప్రభాకర్ తన సిబ్బందితో కలిసి 250/సి సర్వే నంబరు భూములను పరిశీలించారు. ప్రభుత్వ సీలింగ్ భూదాన్ భూముల్లో ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించినట్లు తెలిపారు.

సగర,ఉప్పర సంఘం మండల అధ్యక్షుడి ఎన్నిక

ఉప్పర సంఘం మండల కమిటిని ఎన్నికున్న దృశ్యం

శ్రీరంగపూర్,జూన్ 19 ప్రభాతవార్త : శ్రీరంగాపూర్ మండల్ సగర సంగం మండల నూతన మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ ముఖ్యఅతిథిగా వనపర్తి జిల్లా కన్వీనర్ మోడల తిరుపతయ్య సాగర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చీర్ల శ్రీనివాసులు సాగర్, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి చీర్ల విష్ణు సాగర్, కోకన్వీనర్ గంగాపురి స్వామి సాగర్, గొబ్బూరి చిన్న రాయుడు సాగర్, వనపర్తి పట్టణ మాజీ అధ్యక్షులు మురళి సాగర్, చీర్ల పెద్ద నాగులు సాగర్,వారి అధ్యక్షతన శ్రీరంగాపూర్ మండల్ నూతన సగర మండల కమిటీ ఎన్నిక జరిగింది. కంబాలాపూర్ గ్రామానికి చెందిన నీరడి ఆనంద్‌సాగర్‌ను శ్రీరంగాపూర్ మండల్ సగర సంగం నూతనమండల అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. మండల సగర సంగ ఉపాధ్యక్షులు ఈ. శ్రీనివాసులు,జి.రవీందర్,కోశాధికారి గుంటిశివసాగర్, ప్రధాన కార్యదర్శి చీర్ల శ్రీనివాసులు, పూర్వ గౌరవ అధ్యక్షులు చంద్రమౌళి ఈ సందర్భంగా నూతన సగర సంఘం మండల కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన నీరడి ఆనంద్ సాగర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను నూతన సగర కమిటీ శ్రీరంగాపూర్ మండలఅధ్యక్షునిగా ఎన్నుకున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ సంఘం తరపున ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరి సమస్యలను పరిష్కరించే విధంగా తన వంతు సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది.

మున్సిపల్ మాజీ చైర్మన్ మాతృమూర్తి అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్,మాజీ ఎంపిపి కదిరే తదితరులు

భూత్పూర్,జూన్ 19,ప్రభాతవార్త : భూత్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ మాతృమూర్తి సత్తూర్ కమలమ్మ అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతిచెందారు. అంతిమ సంస్కారాలు గురువారం మధ్యాహ్నం భూత్పూర్‌లో నిర్వహించారు. ఈ అంతిమ సంస్కారాలకు మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మాజీ ఎంపిపి కదిరే అశోక్‌రెడ్డి తో పాటు నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,టి మురళిధర్‌గౌడ్, మనె మోని సత్యనారాయణ,మందడి సరోజ రెడ్డి,మూష బాలస్వామి,బాలకోటి,మూషసాయిలు, సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్,సత్తూర్ సురేష్‌గౌడ్, సత్తూర్ బాల్‌రాజ్‌గౌడ్,సత్తూర్ అశోక్‌గౌడ్,గడ్డం రాము లు,సత్తూర్ వెంకటేష్‌గౌడ్,సత్తూర్ తిరుపతయ్యగౌడ్,సత్తూర్ సత్తయ్యగౌడ్,సత్తూర్ సదానం ద్‌గౌడ్,సత్తూర్ రాకేష్‌గౌడ్,సత్తూర్ కృష్ణయ్యగౌడ్, జాకీర్,అజ్జు,బీమస్వామి,పులగుర్ల మల్లేష్,గొడుగు వెంకటరాజు,మొహ్మద్ ఆహ్మద్,మొహ్మద్ యాసిన్,ఖదీర్,జహంగీర్,ఖాదర్,రాజేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం.. పేదల ప్రభుత్వం..

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి

సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్19 ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం, పేదల ప్రభుత్వమని, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో అయ్యప్ప దేవస్థానం దగ్గర సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం అయ్యప్ప స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ, గ్రామ అభివృద్ధికి నూతన దిక్సూచి అని అన్నారు. నాగర్‌కర్నూల్ పట్టణంలో వివిధ వార్డులలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల హక్కులను కాపాడేందుకు, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఇలాంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి అర్హులైన లబ్దిదారుడికి నాణ్యతతో కూడిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించి, పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు,అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మన ప్రాచీన కళలను బతికించుకుందాం

మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలైన ప్రాచీన రంగస్థల కళలను బతికించుకోవాలి

కళాకారులను ఘనంగా సన్మానం

కళా బృందానికి విరాళాన్ని అందజేసిన ఎస్పి

కళాకారులను సన్మానిస్తున్న దృశ్యం

శ్రీరంగాపూర్, జూన్ 19 ప్రభాతవార్త: శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపురం గ్రామంలో గత మూడు రోజులుగా ప్రదర్శిస్తున్న శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర (జీవ సమాధి ఘట్టం) చివరి రోజు నాటక ప్రదర్శనకు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథిగా పాల్గొని కళాకారుల అద్భుతమైన నాటక ప్రదర్శనను తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కళలు మానసిక ఆనందాన్ని ఇవ్వడమే గాక గొప్ప సంస్కారాన్ని ప్రబోధిస్తాయని చెప్పారు. సినిమాలు, టీవీలు, సెల్‌ఫోన్లు వంటి అధునాతన సాంకేతిక ప్రజ్ఞానం పెంపొంది ఎంత కాలక్షేపాన్ని అందించిన నాటక రంగం యొక్క గొప్పదనాన్ని వివరించారు. గ్రామాలలో నాటక కళ ఆదరింపబడుతూ ఉందంటే అది పల్లె ప్రజల ఔదార్యానికి నిదర్శనమని కొనియాడారు. దీనివల్ల ప్రతి ఒక్కరిలో చక్కటి అనుబంధం పెంపొందుతుందని అన్నారు. భావి తరానికి రంగస్థల కలలను పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన సూచించారు. చిన్ననాడు తాను చూసిన నాటకాలను ఎస్పీ గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రావుల గిరిధర్ నాటకంలో పాల్గొన్న పాత్రధారుల అభినయాన్ని ప్రశంసిస్తూ శాలువా పూలమాలలతో సన్మానించారు. అంతేగాక నాటక సమాజం వారికి జిల్లా ఎస్పీ రూ. 5 వేల నగదు విరాళాన్ని అందజేశారు. అనంతరం గ్రామస్తులు, కళాబృందం వారు ఎస్పీని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి, శ్రీరంగాపూర్ ఎస్సై రామకృష్ణ, గ్రామ పెద్దలు, యువకులు, కళాకారులు, ఇతర గ్రామాల నుండి వచ్చిన కళాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ స్కీల్ సెల్ అనీమియా అవగాహన సమావేశం

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి.స్వరాజ్యలక్ష్మి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి.స్వరాజ్యలక్ష్మి

వెల్దండ, జూన్ 19 ప్రభాతవార్త:వెల్దండ మండలంలోని గుండాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ప్రపంచ స్కీల్ సెల్ అనీమియా అవగాహన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ స్కీల్ సెల్ అనీమియా అనేది ఎర్ర రక్త కణాలపై ప్రభావం చూపే జన్యుపరమైన రక్తసంబంధం రక్త రుగ్మత గిరిజనులలో ప్రభలంగా ఉంటుంది. సాధారణంగా రక్తంలో ఎర్ర రక్తకణాలు గుండ్రంగా ఉంటాయి. ఇవి శరీరంలో వివిధ అవయాలకు ఆక్సిజన్‌ను సరఫరా చేస్తాయి. ఈ రుగ్మత కలవారిలో ఎర్ర రక్త కణాలు కొడవలి ఆకారంలో ఉంటాయని, రక్త సరఫరాలో అడ్డంకులు ఏర్పడతాయని, వీరిలో ఎర్ర రక్త కణాల జీవిత కాలం 10 నుంచి 20 రోజులు మాత్రమే ఉంటుందని, ఉత్పత్తి తక్కువగా ఉంటుందన్నారు. దీనివలన వీరు తరచుగా రక్తహీనతకు గురవుతారని, శరీరంలో వివిధ అవయవాలకు ఆక్సిజన్ సరఫరా తగ్గుతుందన్నారు. చికిత్స తీసుకోకపోతే పరిస్థితి ప్రాణాంతకంగా మారుతుందని, కావున స్కీల్ సెల్ అనీమియా వ్యాధి నిర్ధారణకు రక్త పరీక్షలు చేయాలన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో చెంచు జనాభాకు, ఇతర గిరిజనులకు ఇప్పటివరకు 60,546 మందికి స్కీల్ సెల్ అనీమియా స్క్రీనింగ్ రక్త పరీక్షలు నిర్వహించామని, 2047 సంవత్సరం నాటికి భారతదేశంలో స్కీల్ సెల్ అనీమియా వ్యాధి లేకుండా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని డిఎంహెచ్ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భీమానాయక్, డాక్టర్ వెంకట్‌దాస్, స్కీల్ సెల్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రదీప్, సుమన్, వైద్యాధికారి డాక్టర్ సింధు, డిపిఓ రేణయ్య, క్లస్టర్ కమ్యూనిటీ ఆరోగ్య అధికారి శ్రీనివాసులు, డివిజన్ ఉప మలేరియా అధికారి పర్వతాలు, డిడిఎం సందీప్, పర్యవేక్షణ సిబ్బంది, రెసిడెన్షియల్ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎమ్‌లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి: కార్యదర్శి కిరణ్

ఎస్ఎఫ్ఐ అమరవీరుల బ్యానర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

వనపర్తి, జూన్ 19, ప్రభాతవార్త;రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎండ కట్టాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్, విద్యార్థులకు పిలుపునిచ్చారు. కేరళ రాష్ట్రంలోని కోజికోడు ప్రాంతంలో ఎస్ఎఫ్ఐ 18వ అఖిలభారత మహాసభలు ఈనెల 27 నుంచి 30 వరకు జరుగుతున్న సందర్భంగా వీపనగండ్ల మండల కేంద్రంలో విద్యార్థుల అమరవీరుల వ్యాధి సభను గురువారం నాడు ఏర్పాటు చేశారు. ఈ సభకు ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రామకృష్ణ, అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం ఆది, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి. కిరణ్, హాజరై మాట్లాడారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నటువంటి విద్యావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని .రాష్ట్రంలో విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అవుతుందని దీనికి నిదర్శనం నేటికీ విద్యాశాఖ మంత్రి లేకపోవడమే అన్నారు.పేద,బడుగు,బలహీన వర్గాల విద్యార్థుల కోసం నిరంతరం సమరశీల పోరాటాలు నిర్వహించి నక్సలైట్ల చేతిలో అమరత్వం పొందిన విద్యార్థి ఉద్యమ వేగు చుక్క నరసింహ స్ఫూర్తితో ఉద్యమాలు ఉధృతం చేయాలన్నారు. అనంతరం కేరళలో జరగబోయే ఎస్ఎఫ్ఐ అఖిల భారత మహాసభల సందర్భంగా అమరుడు కామ్రేడ్ నరసింహ సోదరి చిట్టెమ్మ గారి చేతుల మీదుగా స్వాతంత్రం,ప్రజాస్వామ్యం,సోషలిజం లక్ష్యాలు గల ఎస్ఎఫ్ఐ పతాకాన్ని రాష్ట్ర నాయకత్వానికి అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు జితేందర్ గౌడ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు తారా సింగ్, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు నవీన్,శివ,చంటి,ప్రవీణ్, సమీర్, లోకేష్,బి.శివ,కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

పెబ్బేరు, జూన్ 19 ప్రభాతవార్త : మాజీ ఏఐసీసీ అధ్యక్షులు, వాయణాడు ఎంపీ,భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ 55వ పుట్టినరోజు వేడుకలు పెబ్బేరు మండల కేంద్రంలో పెబ్బేరు పట్టణ, మండల కాంగ్రెస్ శ్రేణులు స్థానిక సుభాష్ చౌరస్తా నందు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి, శుభాకాంక్షలు తెలుపున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏఐసీసీ ఆగ్రనేత రాహుల్ గాంధీ సబ్బండ వర్గాలకు ఆమోద యోగ్యమైన పాలన అందించే దిశగా అడుగులు వేస్తున్నారని కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారత్ జూడో యాత్రతో పాదయాత్ర చేసి అన్ని వర్గాల ప్రజలకు మన ధైర్యం కల్పించిన మహోన్నత వ్యక్తి అని మతోన్మాద పార్టీలను దేశంలో తుదముట్టిచ్చి బావి భారత ప్రధాని అవ్వడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి,రామన్ గౌడ్, మాజీ డైరెక్టర్ రాములు,యుగేందర్ రెడ్డి,పాతపల్లి రవీందర్,గంధం రాములు, టౌన్ ఉపాధ్యక్షలు సునీల్, రజక నరసింహ, మండల యూత్ ప్రెసిడెంట్ రాజేష్,1,2,6, 8,12 వార్డ్ అధ్యక్షులు రాజు, గణేష్, సీతయ్య గౌడ్,జంగీర్, రంగం నరసింహ,మండల నాయకులు గుమ్మడం వెంకట్ రాంరెడ్డి, బాలగౌడ్, వేణు గోపాల్, లక్ష్మణ్, భగవంతు నాయుడు,రంగన్న యాదవ్,పురుషోత్తం, కొప్పుల బాలస్వామి, బాలరాజు,మహిళలు చంద్రకళ, చిట్టెమ్మ, జానమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేటలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవాబుపేట, జూన్ 19 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం నవాబుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాయకుల సమక్షంలో భారీ కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంచారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడని పేర్కొన్నారు. భవిష్యత్తులో రాహుల్ నేతృత్వంలో కార్యకర్తలు పార్టీ కోసం పాటుపడాలని కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వం మారిన బోర్డు మీద పేరు మారలే

చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులు



బీసీ స్కూల్‌లో మారని బోర్డు

పెబ్బేరు,జూన్ 19 ప్రభాతవార్త : పెబ్బేర్ మున్సిపల్ కేంద్రంలో ఎనిమిదవ వార్డు బీసీ స్కూల్ నందు ప్రభుత్వం మారి 2 సంవత్సరాల గడిచిన బోర్డు మీద ఉపాధ్యాయులు ముఖ్యమంత్రి అధికారుల పేరు మార్చలేదు. ఇంతకు ఉపాధ్యాయులు స్కూలుకు వస్తున్నట్లు లేనట్లు ఈ బోర్డును చూసి చూడనట్లు ఎందుకు వ్యవహరిస్తున్నారు అని కాలనీవాసులు గుసగుసగా మాట్లాడుకుంటున్నారు. కనీసం ఆ బోర్డులో ఉన్న ఒక్క అధికారైన ఇప్పుడున్న ప్రభుత్వంలో పదవిలో లేరని ఇన్ని రోజులు ఆ బోర్డును ఎందుకు ఉంచినట్లు ఉపాధ్యాయుడు స్కూల్‌కు వస్తున్నట్ల లేదా అని పలు రకాలుగా అనుమానంగా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇప్పటికైనా బోర్డును తీసేసి కొత్త బోర్డుపై పేర్లు రాయించాలని కాలని వాసులు తెలియజేశారు.

ఈనెల 22వ తేదీన ఎమ్మార్పీఎస్ మండల సమావేశం

వనపర్తి, జూన్ 19, ప్రభాతవార్త ; ఈనెల 22వ తేదీన ఎమ్మార్పీఎస్ మండల స్థాయి విస్తృత సమావేశం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగరాజు మాదిగ తెలిపారు. గురువారం నాడు ఎమ్మార్పీఎస్ సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు అయినటువంటి మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేసి ఏబిసిడి వర్గీకరణ సాధించుకోవడం జరిగిందని ఆయన అన్నారు. దాని ఫలితంగానే మాదిగలకు న్యాయం జరిగిందని అందులో భాగంగానే మండల స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి ఆయన సేవలను గుర్తు చేసే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు, ఎమ్మెస్ ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు పరశురాముడు, పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న అధికారులు

నవాబుపేట, జూన్ 19 ప్రభాతవార్త : గ్రామాల్లో పారి శుధ్య పనులపై పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది శ్రద్ధపెట్టి గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని మండల ప్రత్యేకాధికారులు ఎంపీడీవో జయరాం నాయక్ ఆదేశించారు. గురువారం మండల పరిధిలోని తీగలపల్లి, కారుకొండ గ్రామాలను పరిశీలించిన అధికారులు పారిశుద్ధ్య పనులు, ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించారు. ప్రజలు దోమల భారీ నుండి జాగ్రత్తలు వహించాలని చెత్తను చెత్తబుట్లలో మాత్రం వేయాలని సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్త పడాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో జయరాం నాయక్‌తో పాటు ఎంపీఓ బద్రునాయక్,గ్రామాధికారులు, అంగన్వాడీ టీచర్లు, కార్యకర్తలు, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మలేరియాపై అవగాహన సదస్సు

దేవరకద్ర,జూన్19 ప్రభాతవార్త: మహబూబ్‌గర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ

ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన మంత్రి

ఇళ్లపట్టాలు అందజేస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి

నర్వ, జూన్ 19 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా నర్వ మండల పరిధిలోని 11 గ్రామాలకు సంబంధించిన 139 మంది లబ్ధిదారులకు నర్వ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గురువారం పాడిపరిశ్రమాబివృద్ధి, పశుసంవర్ధక, మత్స్య, క్రీడలు,యువజన సర్వీసుల శాఖ మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏండ్లుగా ఇళ్ల పట్టాలు లేనివారికి భద్రత కల్పిస్తూ పట్టాలు అందించడం జాతు గుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి గృహం కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్య అన్నారు. ఎవరు కూడా అధైర్య పడకూడదన్నారు. కాంగ్రెస్, బిజెపి, బిర్‌ఆర్‌ఎస్, సిపిఎం పార్టీ అని చూడకుండా ప్రతి అర్హులైన లబ్ధిదారునికి ఇండ్లను ఇచ్చి నిర్మించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ఒక్క పైసా కూడా ఆశించకుండా లబ్ధిదారులను గుర్తించి ఇండ్లను కేటాటించి నిర్మించేందుకు కాంగ్రెస్ నాయకులు పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల లబ్ధిదారులు, వివిధ శాఖల అధికారులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి చిన్నారిని పాఠశాలలలో చేర్పించాలి

- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న ఎమ్మెల్యే

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 19 ప్రభాతవార్త: ప్రతి తల్లిదండ్రులు తమ చిన్నారులను 5 సంవత్సరాలు నిండే లోపు అంగన్వాడి కేంద్రాలలో చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహా రాన్ని చిన్నారులు స్వీకరించేలా ముందుకు రావాలని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి కోరారు. గురు వారం తాడూరు మండల ఇంద్రకల్ గ్రామంలో అమ్మమాట-అంగన్వాడి బాట కార్యక్రమం లో భాగంగా పలువురు చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరు పాఠశాలల్లో చేరి విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని ప్రతి తల్లిదం డ్రులు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ సంగీత దినోత్సవాన్ని విజయవంతం చేయండి

నారాయణపేట టౌన్, జూన్ 19 ప్రభాతవార్త: ఈనెల 21న శనివారం మధ్యాహ్నం 2గంటలకు నారాయణపేట పట్టణం బాలకేంద్రంలో ఎస్పి బాలసుబ్రహ్మణ్యం ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ప్రపంచ సంగీత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మహిపాల్ రెడ్డి, వసంత్ కుమార్ ఓప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సరస్వతి మాత, సంగీత వాయిద్య పరికరాలకు పూజ కార్యకమం తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

రైతు భరోసా పథకం కోసం నేడే చివరి తేదీ

దామరగిద్ద జూన్ 19 ప్రభాతవార్త: రైతు భరోసా పథకం కోసం మండలంలో కొత్తగా 470 రైతులు పట్టాదారు పాసు బుక్కులు పొందారు వారు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవడానికి నేడే చివరి తేదీ. కావున కొత్తగా పట్టాదార్ పాస్ బుక్కులు పొందిన రైతులందరూ మీ వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోగలరని మండల వ్యవసాయ అధికారి రాంచందర్ తెలియజేశారు.

సదరం సర్టిఫికెట్లపై చర్యలు తీసుకోవాలి

మానవపాడు, జూన్19 ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఎలాంటి అర్హత లేకున్నప్పటికీ డాక్టర్లకు, దళారులకు లంచాలు ఇస్తూ అడ్డగోలుగా సదరం సర్టిఫికేట్లు పొందుతున్న వారిపై ప్రభుత్వ శాఖపరమైన చర్యలు తీసుకోని అక్రమ సదరం సర్టిఫికెట్లు పొందుతున్న వారికి అడ్డుకట్ట వేయాలని తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్ (జోగులాంబ గద్వాల) పల్లి సతీష్ రెడ్డి అధికారులను కోరారు.ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని డిఆర్ డిఏ అదనపు కలెక్టర్ నర్సింగ్ రావును తన కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఎలాంటి అర్హత లేకున్నా డాక్టర్లకు దళారులకు లంచాలు ఇస్తూ సదరం సర్టిఫికెట్లు పొందుతూ పింఛన్లకు దరఖా స్తులు చేస్తున్నారని అందులో పొందుపరిచారు. ఈ తతంగం మొత్తం 2014 నుంచి నేటి వరకు ఇలాగనే కొనసాగుతుందని దీనిపైన సమగ్ర దర్యాప్తు చేయించి అర్హత కలిగిన వారికి న్యాయం చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.ఇలాంటి అక్రమమార్గంలో వెళ్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ ఖజానాను కాపాడాలని కోరినట్లు అందులో పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రికి ఫ్రిడ్జ్ అందజేత

దేవరకద్ర, జూన్ 19 ప్రభాతవార్త : రాహుల్ గాంధీ జన్మ దినం సందర్భంగా నిరుపేదలకు ఉపయోగపడే కార్యక్ర మాలు చేసిన జికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ నాయ కులు కోన రాజశేఖర్ రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్క రించుకొని దేవరకద్ర లోని పాత బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్ల పంపిణీ చేశారు. జికెఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు కోన రాజశేఖర్ దృష్టికి పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి డా. శరత్ చంద్ర ఆస్పత్రిలో ఉన్న ఫ్రిడ్జ్ రిపేరులో ఉన్నం దున మందులు నిల్వచేసేందుకు ఇబ్బందిగా ఉందని ప్రభుత్వ ఆసుపత్రికి ఒక గురువారం ఫ్రిడ్జ్ కావాలని కోరగా వెంటనే స్పందించిన కోన రాజశేఖర్, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఆదేశానుసారం రూ.14000 వేల విలువగల ఎల్‌జి ఫ్రిడ్జ్‌ను అందజే శారు జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు కోన రాజశేఖర్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దేవరకద్ర పట్టణ ఉపాధ్యక్షుడు జవహర్, ఆసుపత్రి సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

శాస్త్రవేత్తలను సన్మానించిన ఎమ్మెల్యే జిఎంఆర్

దేవరకద్ర, జూన్ 19 ప్రభాతవార్త : ప్రతిష్టాత్మకమైన బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్, దాని అనుబంధ సంస్థల ఏర్పాటుకు సంబంధించి నేడు దేవరకద్ర మండలంలోని చౌదర్ పల్లి బస్వాయిపల్లి గ్రామ శివారులలోని ప్రభుత్వ భూమిని అధికారులు, డిఆర్‌డిఎల్ శాస్త్రవేత్తలతో కలిసి గురువారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పరిశీలించారు. ఆయనతో పాటు టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొత్త అరవింద్ కుమార్ రెడ్డి, దేవరకద్ర మండల పార్టీ అధ్యక్షుడు అంజల్ రెడ్డి , కొకుంట్ల మండల పార్టీ అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మిత్ర విద్యా భరోసా కార్యక్రమం ప్రారంభం

కల్వకుర్తి, జూన్ 19 ప్రభాతవార్త: సామాజిక సేవలో అనాథలకు, అభాగ్యులకు అండగా ఉంటూ ముందుకు సాగుతూ... ఇప్పుడు మరో సేవాభావంతో మిత్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు చంద్ర కాంత్‌రెడ్డి మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిత్ర ఫౌండేషన్ ప్రారంభం నుంచి సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ముందుంటుందని, అందులో భాగంగా ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన పట్టణానికి చెందిన అరవింద్‌చారి ఇద్దరు పిల్లలను శ్రీసరస్వతి శిశు మందిర్ విద్యాలయంలో 10వ తరగతి చదివే వరకు వారి విద్యకు సంబంధించిన అన్ని ఖర్చులను మిత్ర ఫౌండేషన్ భరిస్తుందని పాఠశాల యాజమాన్యానికి తెలి పారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని మరింత ఉత్తమంగా తీర్చిదిద్దే దిశగా మిత్ర ఫౌండేషన్ విద్యా భరోసా కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రసూల్ ఖాన్, పాఠశాల యాజమాన్యం, మిత్ర ఫౌండేషన్ సభ్యులు శ్రీకాంత్, నరేష్, శ్రీనేష్, కార్తీక్, హలీం, తరుణ్, మహేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా భరోసా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

విద్యుత్, భూముల సమస్యల పరిష్కారానికి

అధికారులు సమన్వయంతో పని చేయాలి

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, జూన్19 ప్రభాతవార్త: గ్రామాల్లో రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారుల, తన దృష్టికి తీసుకొని రావాలని అధికారులు, ప్రజలు,స్థానిక నాయకుల సమన్వయంతో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో గురువారం కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల విద్యుత్, రెవెన్యూ అధికారులతో, ప్రజలతో విస్తృత స్థాయి సమీక్ష సమావేశాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈసంద ర్భంగా వివిధ మండలాల గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు విద్యుత్, రెవెన్యూ భూములకు సంబంధించిన సమస్యలను ఎమ్మెల్యే సమక్షంలో అధికారులకు తెలిపారు. దీంతో అధికారులు సమస్యలను తెలుసుకొని నమోదు చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో ఎక్కడ విద్యుత్ ప్రమాదాలు, ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అదే విధంగా రైతుల భూములకుసంబంధించిన అర్జీలు, సమస్యలను పరిష్కరించేం దుకు తహశీల్దార్‌కృషి చేయాలని సూచించారు. త్వరలో మరో సారి సమీక్ష సమావేశం నిర్వహించి ఎంతవరకు ఈరోజు నమోదు చేసుకున్న సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ సమావేశంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు బాలాజీసింగ్, శ్రీనివాస్‌యాదవ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు సంజీవ్ యాదవ్, పుస్తకాలరాహుల్, డోకరి ప్రభాకర్,యాట నరసింహ, తలకొండపల్లి, వెల్దండ, ఆమనగల్ మండలాల నాయకులు, అన్ని మండలాల తహశీల్దార్లు, విద్యుత్ అధికారులు, వివిధ మండ లాల నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

శోకసంద్రమైన మిట్టసదగోడు..

- పాండు రంగారెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి, వంగూరు మండలానికి తీరని లోటు
- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

పాండురంగారెడ్డి అంతిమయాత్ర పాండురంగారెడ్డి(ఫైల్)

కల్వకుర్తి, జూన్19 ప్రభాతవార్త: అప్యాయత అనురాగాలకు అపు రూపమైన పాండురంగారెడ్డి మృతి చెందడంతో గ్రామ ప్రజలతో పాటు మండల ప్రజలు, పాలకులు, ప్రతిపక్ష నాయకులు కన్నీటి సంద్రమై కడసారిచూపుతో అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మచ్చ లేని మనిషిగా ప్రజలతో మమేకమై ప్రజల కష్ట సుఖాల్లో పాల్గొని నేనున్నానే ధైర్యాన్ని కల్పించి ప్రజల మనిషిగా పేరొందిన పాండురంగారెడ్డి మృతి మండల ప్రజలను కంటతడి పెట్టించింది. అప్యాయతగా పలుకరింపుతో ప్రజల మన్ననలు పొంది స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు అత్యంత సన్నిహితుడిగా ఉంటూ గత ఎన్నికల్లో ఎమ్మెల్యే గెలుపుకు తనదైన శైలిలో కృషి చేసిన పాండు రంగారెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి, తానను నమ్ముకున్న కార్యకర్తలకు తీరని లోటుగా మారింది. వంగూరు మండలం కాంగ్రెస్ పార్టీ నేత, పాండురంగారెడ్డి గారి అంత్య క్రియలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని మృతదే హానికి పూలమాలవేసి, కాంగ్రెస్ పార్టీ జెండ కప్పి నివాళుల ర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. పాండురంగారెడ్డి మృతి అచ్చంపేట, వంగూరు మండలాల ప్రజలకు తీరని లోటు అని, వారి ఆశయాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరు కొనసాగించాలనిఎమ్మెల్యే పేర్కొన్నారు. రాజకీయ జీవితంలో ఎంతోమంది పేద ప్రజలకు సేవ చేస్తూ వంగూరు మండలంలో కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచినటువంటి రాజకీయ నాయ కుడు పాండురంగారెడ్డి కుటుంబానికి కాంగ్రెస్‌పార్టీ అన్ని విధాలు గా అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. అనం తరం ఏర్పాటు చేసిన అంతిమయాత్రలో ఎమ్మెల్యే పాల్గొ న్నారు. సంతాపం తెలిపిన వారిలో వ్యవసాయ కమిషన్ సభ్య లు కేవిఎన్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండిత్‌రావు, కాంగ్రెస్ పార్టీవర్కింగ్ ప్రెసిడెంట్ బాద మోని రమేష్‌గౌడ్, నాయకులు అనంతరెడ్డి, అల్వాల్‌రెడ్డి, రాజశే ఖర్‌రెడ్డి,రాజేందర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, రాజేంద ్ర్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, రాజారంగారావు,గణేష్‌రావు, రజియాబేగం,క్యామ పరుశ రాము లు, క్యామ మల్లయ్య, జైపాల్, చంద్రశేఖర్, నారాయణ రెడ్డి, శంకర్,స్థానిక నాయకులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకు లు ప్రజాప్రతినిధులు అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అంతిమయాత్రలో ఎమ్మెల్యే

డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలి

◆ ఎంటీఓ ఆర్‌ఎస్‌ఐ శివ శంకర్

అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నారాయణపేట ప్రతినిధి, జూన్ 19 ప్రభాతవార్త : జిల్లా ఎస్పీ కార్యాలయంలోని ట్రైనింగ్ సెంటర్ ఎంటిఓ ఆర్‌ఎస్‌ఐ శివ శంకర్ ఆధ్వర్యంలో గురువారం జిల్లాలోని పోలీస్ మోటార్ వాహన డ్రైవర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరి గింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ కార్ విధులు నిర్వర్తించే వాహన డ్రైవర్లు పెట్రోలింగ్ వాహనాన్ని నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలని రాత్రి పెట్రోలింగ్ చేసే సమయంలో తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్విరామంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరస్తు లపై నిఘా ఏర్పాటు చేయాలని, ముందస్తు నేరాలు జరగకుండా చూడాలని సైరన్ వేసుకుంటూ పెట్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు.వాహనాలకు ఏదైనా సమస్య వస్తే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, వాహనాల మెకాని జం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తించే సమయంలో అప్రమత్తంగా ఉండి తమకు కేటాయించిన వాహనాన్ని ప్రతిరోజు శుభ్రపరుస్తూ కండిషన్ లో ఉంచుకోవాలని సమయానికి ఆయిల్ సర్వీసింగ్ చేయించుకోవాలని సూచించారు. ఎమర్జెన్సీ సమయంలో పై అధికారులకు వాహనాన్ని అందుబాటులో ఉండే విధంగా చూసు కోవాలని తెలిపారు. వాహనాన్ని నడిపించే సమయంలో ప్రతి ఒక్కరూ నీట్ టర్డవుట్ యూనిఫామ్ కలిగి ఉండాలని, డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండి సైన్ బోర్డ్స్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మత్తుపదార్థాలు సేవిం చి వాహనాన్ని నడపరాదని హెచ్చరించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న మోటార్ వాహనాల యొక్క మెకానిజంపై డ్రైవర్ల కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీ సు మోటార్ వాహన డ్రైవర్లు, పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

రైతుల సమస్యల పరిష్కారానికి భూభారతి

అడిషనల్ కలెక్టర్ అమరేందర్

రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న అడిషనల్ కలెక్టర్ అమరేందర్

బిజినేపల్లి, జూన్ 19 ప్రభాతవార్త: భూభారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికే గ్రామాల్లో రైతు సదస్సులు నిర్వహి స్తున్నట్లు జిల్లా ఆడిషనల్ కలెక్టర్ అమరేందర్ అన్నారు. మండ లంలోని శాయిన్ పల్లి, బిజినేపల్లి రైతు వేదికల్లో గురువారం రైతుల నుంచి భూ సమస్యలపై రెవెన్యూ అధికారులు దరఖా స్తులు స్వీకరించారు. శాయిన్ పల్లిలో నిర్వహిస్తున్న రైతు సదస్సు ను ఆడిషనల్ కలెక్టర్ ఆకస్మిక పరిశీలన చేసి మాట్లాడారు. ఆన్లైన్లో భూ వివరాలు నమోదు కాకున్నా, మోకాపై ఉండి సరైన అధారా లు ఉన్నా రికార్డుల్లో నమోదు కాని రైతులు, డిజిటల్ సైన్, భూ వివరాల నమోదులో తప్పులు దొర్లిన దరఖాస్తులో పేర్కొంటే అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో ఎంక్వయిరీ చేసి నిజమైన పట్టాదారులకు రికార్డులో నమోదు చేసి కొత్త పాసుపు స్తకాలు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి చట్టంలో పొందు పరిచిన అంశాలు రైతుల సమస్యల పరిష్కారానికి తోడ్పడతాయ న్నారు. భూ భారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ కీలకంగా మారిం దని చెప్పారు.అన్యాయం జరిగితే ఆర్డీవో, కలెక్టర్, సీసీఎల్ స్థాయిల్లోనూ అప్పీలు చేసుకునే అవకాశం భూభారతి చట్టంలో కల్పించారని వివరించారు.రైతులు ఎవ్వరు కూడా ఆందోళన చెంద కుండా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరిం చుకోవాలని సూచించారు. సదస్సులో మాజీ సర్పంచ్ అవంతి శంకర్, తహసీల్దార్ మునీరుద్దీన్, నాయబ్ తహసీల్దార్ చిక్కుడు రవికుమార్, ఆర్ఐ బాలరాజు, భారతి, సిబ్బంది భగవంత్ సాగర్, రాఘవేందర్, అరుణ, మాధవి తదితరులు ఉన్నారు.

జిల్లా జౌలి శాఖ అధికారికి సిపిఐ ఎం.ఎల్ నాయకుల వినతి

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నారాయణపేట టౌన్, జూన్19 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎన్ని హడ్లూమ్స్,ఫోర్లమ్స్ ఉన్నాయి ప్రజలకు తెలియ చేయాలని కోరుతూ గురువారం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ, టియుసిఐ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఉన్న చేనేత జౌళి శాఖ అధికారి ఏడికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ పట్టణ కార్యదర్శి కెంచి. నారాయణ మాట్లాడుతూ జిల్లాలో చేనేత పొదుపు పథకం జీవో టాకింగ్ ఏ గ్రామంలో ఎన్ని హ్యాండ్లూమ్స్ ఎన్ని మొగ్గలు రేషన్ మగ్గాలు జీవో టాకింగ్ కలిగి ఉన్న చేనేత కార్మిక వివరాలు నారాయణపేట పట్టణంలో ఉన్న చేనేత కార్మికుల హ్యాండ్లూమ్ మగ్గాలు ఫోర్లు మొగ్గాలు సంబంధించిన జీవో టాకింగ్ ఎంతమంది చేనేత కార్మికులకు వన్ ప్లస్ వన్ కలిగి ఉన్న పొదుపు పథకం లబ్ధి పొందే కార్మికుల జీవో టాకింగ్ ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్‌లో జీవో టాకింగ్ నంబరు సమాచారం చట్టం కింద సమాచారం ఇవ్వాలని గతంలో ఈ పథకం కింద ప్రభుత్వం వన్ ప్లస్ వన్ కార్మికులకు ఉపాధి పథకం ప్రవేశపెడితే నారాయణపేట పట్టణం కార్మికుల కొంతమంది కార్మికులకు వన్ ప్లస్ వన్ ఇవ్వకుండా మగ్గంనేసే కార్మికునికి ఒక్కరికేపథకం వర్తింపజేసి ఖండెలు సుట్టే కార్మికునికి చేయకుండా ఇలాంటి కార్మికులు కొంత మందికి అన్యాయ ము జరిగినట్లు కార్మికులు ఆవేదన తెలిపారు. సమాచారం వెంటనే ప్రజలకు తెలియచేయాలనీ కోరుతూ పట్టణంలో చేనేత కార్మికులకు జరిగే అన్యాయంపై సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్‌పార్టీ కార్మికులకు అన్యాయం జరిగితే ఆందోళనలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రగతిశీల చేనేత కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు తులసి దాస్, నాయకులు చంద్రకాంత్, వెంకట్రామ్, సచిన్ పాల్గొన్నారు.

రైతు భరోసా డబ్బులను సద్వినియోగం చేసుకోవాలి

■ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్

వనపర్తి, జూన్ 19 ప్రభాతవార్త: జూన్ 5వ తేదీలోపు వచ్చిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలకు, గతంలో బ్యాంకు అకౌంట్లో లేదా పేరులో ఏవైనా పొరపాట్లు జరిగినటువంటి రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గర నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్ గురువారం ఒక ప్రకట నలో తెలిపారు. ఇప్పటి వరకు రైతు భరోసాలో లబ్ధి రాకుండా ఉన్నటువంటి రైతులు ఏవైనా బ్యాంక్ అకౌంట్లు మార్చదలచిన వారు సైతం సంబంధిత విస్తరణ అధికారిని కలిసి తమ వివరాలు కచ్చితంగా నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదుకు ముందు తమ పట్టాదారు పాసుబుక్కు నకలు అలాగే బ్యాంకు పాస్ బుక్కు మొదటి పేజీ నకలు ఆధార్ కార్డు యొక్క నకలను విధిగా సమర్పించి తమ యొక్క వివరాలు అప్డేట్ చేసుకోవాలని కోరారు. రైతు భరోసా లో భాగంగా గురువారం నాలుగు ఎకరాల లోపు ఉన్నటువంటి రైతాంగానికి రైతు భరోసా డబ్బులు ప్రభు త్వం జమ చేయడం జరిగిందన్నారు. 16239 మంది రైతులకు రూ. 326928309/ డబ్బులు రైతుల ఖాతాలోకి జమ చేయడం జరిగిందన్నారు. రైతు భరోసాలో వచ్చినటువంటి డబ్బులను తమ వ్యవసాయ అవసరాలైన విత్తనము, ఎరువులు పురుగు మందుల ను కొనుగోలు చేసుకోవాలని, ప్రభుత్వం ఇచ్చిన రైతు భరోసా డబ్బులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జోగులాంబను దర్శించుకున్న జిల్లా ఎస్పీ

మానవపాడు, జూన్ 19 ప్రభాతవార్త: దక్షిణ కాశీ అలంపూర్ క్షేత్ర ఆలయాలను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా గురువారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం బాల బ్రహ్మేశ్వర స్వామి,జోగులాంబ అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం పలికారు.

కేజీబీవీ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

మానవపాడు, జూన్ 19 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని కేజీ బీవీ బాలికల పాఠశాలను గురువారం మండల విద్యాధికారి శివప్రసాద్ సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న అడ్మిషన్ల గురించి టీచర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించడానికి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులను ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులదే రేపటి భవిష్యత్తు ఉంటుందన్నారు.

క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

మక్తల్ టౌన్, జూన్ 19 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం క్రీడల పట్ల ప్రత్యేక దృష్టితో క్రీడా నైపుణ్యాలను పెంపొందిస్తున్నదని తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య పాడి పరిశ్రమ క్రీడలు యువజన శాఖ మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి తెలిపారు. గురువారం మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో మంత్రి నివాసంలో తెలంగాణలోని స్పోర్ట్స్ స్కూల్లో నాలుగో తరగతి విద్యార్థిని విద్యార్థులకు అడ్మిషన్ల కొరకై వాల్ పోస్టర్‌ను మంత్రి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి వెంకటేష్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో 24న పేట బంద్

◆ నారాయణపేట బంద్‌కు అందరు సహకరించాలని పిలుపు
◆ బిజెపి జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్

నారాయణపేట ప్రతినిధి, జూన్ 19 ప్రభాతవార్త: నారాయణపేట పట్టణంలో ఏరియా హాస్పిటల్ వెంటనే ఏర్పాటు చేయాలనీ ఈ నెల 13న బిజెపి ఆధ్వర్యంలో 24 గంటల నిరాహార దీక్ష రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ చేపట్టిన ఫలితం లేకపోయిందని బిజెపి పార్టి జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులకు వెంటనే ఏరియా హాస్పటల్ చేయాలని, గర్భిణీ స్త్రీలకు ఎలాంటి సమ

అభివృద్ధిలో జిల్లా ముందడుగు

మొదటి పేజీ తరువాయి భాగం..

వికాస పథకం ద్వారా చెరువులు, కుంటల పునరుద్ధరణ, చిన్న నీటి ప్రాజెక్టుల అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. అలాగే గృహావసరం కల్పించేందుకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం అమలులో పారదర్శకతతో లబ్ధిదారుల ఎంపిక జరుగుతోందని జిల్లా కలెక్టర్ చెప్పారు. విద్యా రంగంలో ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, ఉచిత వసతి, భోజనం, పాఠ్యపుస్తకాలు వంటి సౌకర్యాలను అందిస్తూ గ్రామీణ, గిరిజన ప్రాంతాల విద్యార్థులను ముందుకు తీసుకురావడం లక్ష్యంగా చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. చెంచు పిల్లలలో విద్యాపట్ల ఆసక్తిని పెంచేందుకు స్థానిక స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. వైద్య సేవల విషయంలో మొబైల్ హెల్త్ యూనిట్లు, ఆరోగ్య శిబిరాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి వంటి చర్యలు అమలవుతున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, అంగన్వాడీల ద్వారా పోషకాహారం, వైద్య సేవలు అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. ఉపాధి రంగంలో చెంచు మరియు ఇతర గిరిజనులకు వనోజీవన ఆధారిత ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తేనె సేకరణ, అడవి ఉత్పత్తుల ప్రాసెసింగ్, హస్తకళల ప్రోత్సాహం వంటి కార్యక్రమాలు అమలవుతున్నాయి. అలాగే మహాత్మా గాంధీ నరేగా పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తూ కుటుంబాలకు ఆర్థిక భద్రత అందించేందుకు కృషి జరుగుతోందని వివరించారు. నల్లమల అటవీ ప్రాంతంలో జీవిస్తున్న చెంచు గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన పథకాలపై, కలెక్టర్ ట్రైనీ ఐఏఎస్‌లకు వివరించారు. చెంచు ప్రజలు వారి సాంప్రదాయ జీవనశైలిని కొనసాగిస్తూనే ఆధునిక వసతులు అందుకునేలా చేసే దిశగా జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. చెంచు ప్రజలకు విద్య, ఆరోగ్యం, జీవనోపాధి రంగాల్లో సమగ్ర మద్దతు అందించేందుకు గిరిజన అభివృద్ధి సంస్థల ద్వారా పలు పథకాలు అమలవుతున్నాయి. ఆశ్రమ పాఠశాలలు, గురుకుల విద్యా సంస్థలు, హాస్టళ్లు, పోషకాహారం వంటి వసతులు విద్యార్థులకు అందుతున్నాయన్నారు. ఆరోగ్య పరిరక్షణ కోసం మొబైల్ వైద్య బృందాలు, ఆరోగ్య శిబిరాలు తరచుగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తేనె, వనఉత్పత్తుల సేకరణకు ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. పాడి పరిశ్రమ, చిరుధాన్యాల సాగు వంటి మార్గాలతో వారి ఆదాయాన్ని పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. ఇళ్ల నిర్మాణం, మంచినీటి సరఫరా, విద్యుతీకరణ వంటి మౌలిక వసతుల కల్పన ద్వారా చెంచు వాసుల జీవన నాణ్యతగా మెరుగవుతోందని కలెక్టర్ తెలియజేశారు.

భూ సమస్యలను పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

జరుగుతున్న నూతన ఆరోఓఆర్ చట్టం భూ భారతి రెవెన్యూ సదస్సును ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సులో రైతులతో మాట్లాడి వారి సందేహాలు నివృత్తి చేశారు. సదస్సులో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఏ సమస్యలపై దరఖాస్తులు చేసుకున్నారు కలెక్టర్ తహసిల్దార్ ఎల్లన్నను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసి పరిష్కరించాలన్నారు. రైతుల నుంచి వచ్చిన దరఖాస్తుల్లో విచారణ పూర్తయిన వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. రెవెన్యూ గ్రామంలో రైతులు, వ్యవసాయ భూమి, ప్రభుత్వ భూమి తదితర పూర్తి వివరాలతో గ్రామ ప్రొఫైల్ తయారు చేయాలని తహసీల్దారు ను ఆదేశించారు. కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు విద్యా ప్రమాణాలు పెంపొందించాలి మండలంలోని ఉంద్యాల గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గురువారం సందర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య నందించి విద్యా ప్రమాణాలు పెంపొందించాలని కలెక్టర్ అధ్యాపకులకు సూచించారు. పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న సంసిద్ధత కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో 4, 5 వ తరగతి విద్యార్థిని విద్యార్థులచే తెలుగు, ఇంగ్లీష్ పాఠ్యాంశాలు చదివించారు. నోట్స్ బుక్‌లో సంసిద్ధతలో భాగంగా రాసినవి పరిశీలించారు. ఇంగ్లీష్ స్పెల్లింగ్‌తోపాటు గణిత ఎక్కాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం 7,9,10 వ తరగతి చదువుతున్న విద్యార్థుల తో మాట్లాడారు. 10 తరగతిలో పాఠ్యాంశాలు, బోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మీరు టెన్త్‌లో ఎన్నిమార్కులు సాధించాలి అనుకున్నారు మంచిగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులకు కష్టమైన సబ్జెక్ట్‌లపై దృష్టి సారించి బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదవ తరగతి విద్యార్థులు మంచి ఉత్తీర్ణత ఫలితాలు సాధించాలని అన్నారు విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్‌లో మంచిగా స్థిర పడాలని ఆకాక్షించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఏఐ కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న జడ్‌పి పాఠశాల ప్రదేశాన్ని స్లాబ్, గోడలు పూర్తి అయిన 4 తరగతి గదులు కలెక్టర్ పరిశీలించారు. మళ్లీ 15 రోజుల తర్వాత వస్తాననివిద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంపొందించాలని సూచించారు. కలెక్టర్ వెంట ఏంఈఓ మురళీ కృష్ణ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి, ఉదయభాస్కర్, సీఆర్పీలు విజయ సింహ, ప్రవీణ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

సివిల్స్ ప్రిలిమ్స్ మెయిన్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట ప్రతినిధి జూన్ 19 ప్రభాతవార్త: తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్, బంజారా హిల్స్, హైదరాబాద్ నందు 2025,26 సంవత్సరానికి నిర్వహించే సివిల్స్ ప్రిలిమ్స్ మెయిన్స్ ఉచిత శిక్షణకు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నందు గల ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ అభ్యర్థులు వెబ్‌సైటు హెచ్‌టిటిపి//టిఎస్‌స్టడీసర్కిల్.కో.ఇన్ నందు వచ్చేనెల జులై 7వ తేదీ లోపు ఆన్‌లైన్ దరఖాస్తులను చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఉమాపతి మరియు ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కాడం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుండి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు రాత పరీక్ష నిర్వహించడం ద్వారా ఎంపిక చేస్తారని తెలిపారు. అభ్యర్థులు జనరల్/ ప్రొఫెషనల్ డిగ్రీ నందు ఉత్తీర్ణులై, వారి తల్లి తండ్రుల వార్షిక ఆదాయం 3 లక్షలకు మించరాదని ఎటువంటి ఉద్యోగం చేయకూడని వారు అర్హులని తెలిపారు. ప్రవేశ పరీక్ష హైదరాబాద్ ఎంపిక చేయబడిన ఇతర సెంటర్ల నందు వచ్చేనెల జూలై 13 న ఉంటుందని, ఆ పరీక్షలో అభ్యర్థులకు వచ్చిన మార్కుల మెరిట్ ఆధారంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పద్ధతిలో ఎస్సీలకు 75 శాతం, ఎస్టీలకు 10 శాతం మరియు బీసీ లకు 15 శాతం ప్రకారంగా ఎంపిక చేస్తారని, మొత్తంగా అమ్మాయిలకు 33.33 శాతం సీట్లు రిజర్వ్ అయి ఉంటాయని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఎస్సీ స్టడీ సర్కిల్, బంజారా హిల్స్ నందు 10 నెలలపాటు రెసిడెన్షియల్ పద్ధతిలో సివిల్స్ సిఎస్ఏటి శిక్షణ ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు వెబ్సైటు నందు హెచ్‌టిటిపి//టిఎస్‌స్టడీసర్కిల్.కో.ఇన్ నోటిఫికేషన్‌ను చూడగలరు. ఏదేని ఇతర వివరాలకు 04023546552, 8121626423 నెంబర్‌లను సంప్రదించగలని అన్నారు.

రైతుల ఖాతాలలో వానాకాలం పంట పెట్టుబడి నిధులు జమ

నారాయణ పేట, జూన్19 ప్రభాతవార్త : రైతు భరోసాతో అన్నదాతకు ఆదరువు కల్పించిన ప్రభుత్వం అని వ్యవసాయాన్ని పండుగలా మారుస్తూ, రైతులకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన నారాయణపేటజిల్లాలోని చిన్న, సన్నకారు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తోందని జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ తెలిపారు. వానాకాలం 2025 సీజన్‌కు సంబందించి పంట పెట్టుబడిసాయం క్రింద జిల్లాలో 1,81,109 మంది రైతులకు రూ. 260.36 కోట్ల నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్‌లో నమోదు చేశారని అన్నారు. ఈ వివరాలకు అనుగుణంగా గురువారం సాయంత్రం వరకు జిల్లా లోని 1,44,689 మంది రైతుల ఖాతాలలో రూ. 146.55 కోట్ల నిధులు ఇప్పటికే జమ అయ్యా యని జిల్లా వ్యవసాయ అధికారి వివరించారు. 19.06.2025 నాడు 4 నుంచి 5 ఎకరాలలోపు 15096 మంది రైతులకు 40.56 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. 5 62025 తేదీలోపు పట్టా పాస్‌పుస్తకం పొందిన రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి దరఖాస్తులను 2062025 తేదీలోపు సమర్పించాలని అన్నారు. వివిధ కారణాల చేత నాలుగు ఎకరాల లోపు 151 మంది రైతుల అకౌంట్లో నగదు జమ కాలేదు, అట్టి రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను కలిసి కొత్త అకౌంట్లను సమర్పిం చాలని అన్నారు. మిగతా రైతులకు కూడా ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం రైతు భరోసా నిధులను వారి వారి ఖాతాలలో జమ చేయ నుందని తెలిపారు. పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఉపయుక్తంగా నిలుస్తుందని అన్నారు. కాగా, ఇచ్చిన హామీ మేరకు వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వం రైతు భరోసా నిధులు అందించడం పట్ల రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

భూ భారతి రెవెన్యూ సదస్సు రేపే చివరి రోజు

శ్రీరంగాపూర్, జూన్ 19 ప్రభాతవార్త : శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి సంబంధించి మండలంలోని వివిధ గ్రామాలలో 03/06/2025 నుండి భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. 19/06/2025 గురువారం రోజు నాటికి మొత్తం 320 దరఖాస్తులు రావడం జరిగిందని, ఇంకాఎవరైనా మిగిలిపోయిన వారు ఉంటే దరఖాస్తు చేసుకొనేందుకు నేడు 20/06/2025 చివరి రోజు కాబట్టి దరఖాస్తు చేసుకోవాలని, తర్వాత ఎలాంటి దరఖాస్తులు స్వీకరించబడవని శ్రీరంగాపూర్ మండల తహసిల్దార్ రాజు తెలియజేయడం జరిగింది.

పేట ప్రెస్ క్లబ్‌లో యోగా డే కరపత్రాలు విడుదల

నారాయణపేట టౌన్, జూన్ 19 ప్రభాతవార్త : ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయాలని కోరుతూ గురువారం నారాయణపేట ప్రెస్ క్లబ్‌లో డిఎంహెచ్ఓ చేతుల మీదుగా కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాను మన నిత్య జీవితంలో అలవాటు చేసుకోవడం ద్వారా ఆరోగ్యంతో పాటు పర్యావరణం కాపాడుతూ శాంతిని నెలకొల్పోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో పాటు ఎమ్మెల్యే డా. పర్ణిక రెడ్డి హాజరుకానున్నారన్నారు. యోగ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పతంజలి యోగ సమితి సభ్యులతో పాటు తదితరులు ఉన్నారు.

లబ్ధిదారులు వెంటనే ఇంటి నిర్మాణం ప్రారంభించాలి

◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ◆ ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్

వనపర్తి, జూన్19 ప్రభాతవార్త: ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇంటి నిర్మాణం ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇంటి నిర్మాణం ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గురువారం కొత్తకోట మండలంలోని వడ్డే వాట గ్రామంలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సును పరిశీలించిన కలెక్టర్ అనంతరం అదే గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారుల ఇళ్లను సందర్శించారు. కంసలి పార్వతమ్మ భర్త కంసాలి సాంతన్న ఇంటిని సందర్శించిన కలెక్టర్ ఇల్లు మంజూరు అయినప్పటికీ నిర్మాణం ఇంకా ఎందుకు ప్రారంభించలేదని అడిగారు. ప్రస్తుతం ఆషాఢ మాసం నడుస్తుంది రోజులు బాగాలేవు అందువల్ల ప్రారంభించలేదని పార్వతమ్మ సమాధానం ఇచ్చింది. ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందని, త్వరగా ప్రారంభిస్తే బేస్మెంట్ పూర్తి కాగానే అందరితో పాటు మొదటి విడత లక్ష రూపాయలు ఖాతాలో జమ అవుతాయన్నారు. నిర్మాణం అయ్యే నాటికి విడతల వారిగా డబ్బులు ఖాతాలో జమ అయిపోతాయన్నారు. ఆషాఢం అని రోజులు బాగా లేవని మూఢ నమ్మకాలతో కాలాయపన చేయవద్దని, గడువులోపల ఇంటి నిర్మాణంప్రారంభించకుంటే మంజూరు అయిన ఇళ్లు సైతం రద్దు అవుతాయని తెలియజేశారు. ప్రభుత్వం ఇచ్చిన సదవకాశాన్ని మూఢ నమ్మకాలతో కాలరాసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో మొత్తం 23 ఇళ్ళు మంజూరుకాగా మూఢ నమ్మకాలతో చాలా మంది నిర్మాణం ప్రారంభించ లేదు. గ్రామంలో మిగిలిన వారి ఇంటిని కూడా కలెక్టర్ స్వయంగా వెళ్లి త్వరగా ముగ్గులు పోసి నిర్మాణం ప్రారంభించాలని సూచించారు. అనంతరం పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో ఇందిరమ్మ ఇంటికి జిల్లా కలెక్టర్ భూమి పూజ చేసారు. డి.పద్మమ్మ భర్త నాగేష్‌కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా గురువారం ముగ్గు పోసి భూమి పూజ పెట్టుకున్నారు. కలెక్టర్, తహసీల్దార్ స్వయంగా వెళ్లి భూమి పూజ చేసి పంచాయతీ సెక్రెటరీ

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న జిల్లా కలెక్టర్

ద్వారా జియో ట్యాగింగ్ చేసి ఆన్లైన్ లో అప్లోడ్ చేయించారు. వెల్టూరు గ్రామ పంచాయతీ భవనంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులతో గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ గ్రామ సభలో కలెక్టర్ మాట్లాడుతూ వెల్టూరు గ్రామానికి 34 ఇళ్ళు మంజూరు అయ్యాయని లబ్ధిదారులు అందరూ త్వరగా ముగ్గులు పోసుకొని నిర్మాణం ప్రారంభించాలని సూచించారు. పదవ తరగతిలో ఉత్తీర్ణత పొందిన ప్రతి అమ్మాయిని కళాశాలల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలి పదవ తరగతిలో ఉత్తీర్ణత పొందిన ప్రతి అమ్మాయిని కళాశాలల్లో చేర్పించేందుకు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి బాధ్యతలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గురువారం పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల నుండి ఎంతమంది అమ్మాయిలు ఉత్తీర్ణత సాధించారు వారు ఇప్పుడు ఏంచేస్తున్నారు అనే వివరాలు తెలుసుకున్నారు. 5 మంది అమ్మాయిలు కెజిబివిలలో చేరారని, ఇంకా 6 మంది అమ్మాయిలు ఉన్నారని ప్రధానోపాధ్యాయుడు చెప్పారు. అమ్మాయిలను కళాశాలకు పంపకుండా బాల్య వివాహాలు చేసే ప్రమాదాలు ఉంటాయని, అందువల్ల ఖచ్చితంగా కళాశాలల్లో చేరే విధంగా ప్రధానోపాధ్యాయులు, పంచాయతి కార్యదర్శి బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. పెద్దమందడి తహసిల్దార్ సరస్వతి, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

భూ భారతి సమస్యలపై వచ్చిన దరఖాస్తులను

ఫీల్డ్ విచారణ త్వరగా పూర్తి చేయాలి

-నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 19 ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు వచ్చిన దరఖాస్తుల ఫీల్డ్ విచారణ త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రెవెన్యూ అధికారులను ఆదేశిం చారు. గురువారం సాయంత్రం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ నూతన ఆర్ఓఆర్ చట్టం భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖా స్తులపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ పి.అమరేందర్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నేటి వరకు నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసి పరిష్కరించాలన్నారు. వచ్చిన దరఖాస్తులలోవిచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని, భూ భారతి చట్ట

రెవెన్యూ అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని, అందుకు ఆర్డీఓలు, తహసిల్దార్లు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డుల మంజూరు, జిల్లాలో అక్రమ ఇసుక రవాణా కాకుండా పకడ్బందీగా అరికట్టాలనిఆర్డీఓలను కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వారిగాబూతు స్థాయి పోలింగ్ అధికారుల నియా మకం, నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు కు సంబంధించిన ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు, తహసిల్దారు పాల్గొన్నారు.

ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలి

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

- నూతనంగా కల్వకుర్తి రాంపూరం-తలకొండపల్లి నూతన రూట్ బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే

కల్వకుర్తి, జూన్19 ప్రభాతవార్త: కల్వకుర్తి నియోజకవర్గం లోని అన్ని మండలాల గ్రామాల ప్రజలకు, ప్రయాణికులకు, విద్యార్థులకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు సేవలు అందించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ సుభాషిణి అధికారులను ఆదేశించారు. క్యాంపు కార్యాలయంలో నుంచి బస్‌స్టాండ్ వరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నాయకులతో కలిసి నడుచుకుంటూ ప్రజలను కలిసి మాట్లాడుతూ బస్‌స్టాండ్‌కు వచ్చారు. బస్‌స్టాండ్ వచ్చిన ఎమ్మెల్యేకు డిపో మేనేజర్ సుభాషిణి పుష్ప గుచ్చుతో స్వాగతం పలికారు. అనంతరం కల్వకుర్తి నుంచి వయా మార్చాలా, గట్టిప్పలపల్లి, రాంపురం, తలకొండపల్లికి నూతన బస్సు రూట్, నూతన బస్సును ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కొబ్బరికాయ కొట్టి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం

జెండాను ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

తాను స్వయంగా బస్‌స్టాండ్ నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు తాను స్వయంగా బస్సును డ్రైవింగ్ చేశారు. అనంతరం డిపో మేనేజర్ సుభాషిణి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని, పొల్యూషన్ బోర్డ్ సభ్యులు ఠాకూర్ బాలాజీ సింగ్‌ను తలకొండపల్లి మండలం చెందిన నాయకులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపో సిఐ శ్వేత, సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు తలకొండపల్లి మండలం చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలంటూ మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన

నారాయణపేట ప్రతినిధి, జూన్ 19 ప్రభాతవార్త: గత ఎనిమిది నెలలుగా మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు 11 నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉండడాన్ని నిరసిస్తూ గురువారం రోజు ఒక్కరోజు వంటలు బంద్ చేసి డిఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బల్‌రామ్ మాట్లాడుతూ మధ్యాహ్న బోజన కార్మికుల బిల్లులు సకాలంలో రాకపో వడంతో అప్పుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన కార్మికుల మెనూ ఛార్జీలను పెంచడం లేదని, కోడిగుడ్డు ధర మార్కెట్లో ఉన్న ధారకు ప్రభుత్వం ఇచ్చే ధరకు రెండు నుండి మూడు రూపాయిలు వ్యత్యాసం ఉన్నదని ఇది కార్మికుల పైనే భారం పడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్మికులకు కనీస వేతనం రూ.18 వేలు ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో హామీ ప్రకారం మధ్యాహ్న భోజన

నిరసన తెలుపుతున్న మధ్యాహ్న భోజన కార్మికులు

కార్మికులకు రూ.18000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్నభోజన కార్మికుల పెండింగ్ బిల్లులు ఇవ్వ కుండా కార్మికుల వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తే పూర్తిస్థాయిలోసమ్మెకైనా దిగుతామని హెచ్చరించారు. ధర్నా కార్యక్రమానికి మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా నాయకులు వెంకటమ్మ బాలమణి, ఇందిరా, మణిమాల, వెంకటేష్, సరళ, సత్తెమ్మ, పద్మమ్మ, లలిత తదితరులతో పాటు కోస్గి, మరికల్, మాగనూరు, మక్తల్, నానిపేట, మండల్‌టౌన్ మండల వారీగా మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

రసాభాసగా పెబ్బేరు రోడ్డు

వైండింగ్ ఇండ్ల కూల్చివేత

మొదటి పేజీ తరువాయి భాగం..

మాకు ప్లాట్ల పంపిణీ, నష్టపరిహారం ఇచ్చిన తర్వాతనే ఇల్లు కూలగొట్టాలని అంతవరకు పనులు సాగనీయమని జెసిబికి అడ్డు వచ్చి పనులు అడ్డగించారు. అయినా అధికారులు వినిపించుకోకుండా పోలీసులు రంగ ప్రవేశం చేసి దాడి చేసిన ఇంటి యజమాని వారికి సహకరించిన అందర్నీ పిఎస్‌కు తరలించారు. పోలీసుల బందోబస్తుతో మున్సిపల్ ఆఫీసర్లు ఇళ్లను తొలగిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ మున్సిపల్ అధికారులు మొత్తం పైన ఇళ్లను తొలగించారు. కార్యక్రమంలో కమీషనర్ అశోక్ రెడ్డి, ఎస్ఐ యుగంధర్ రెడ్డి, టీపీఎస్ యమున, మున్సిపల్ సిబ్బంది, వార్డ్ ఆఫీసర్లు, పోలీస్లు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి

మక్తల్ టౌన్, జూన్ 19 ప్రభాతవార్త: మక్తల్ పట్టణంలో మంత్రి నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు కేక్‌ను కట్ చేసి రాహుల్ గాంధీకి తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక డైరీ డెవలప్మెంట్ మత్స్య క్రీడలు మరియు యువజనుల శాఖ మాత్యులు డా. వాకిటి శ్రీహరి శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ చెమట చుక్క కూడా ఎరుగని కుటుంబం దేశ ప్రజల బాగు కోసం వారి అభ్యున్నతి కోసం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు సుమారు 4800 కిలోమీటర్ల పాదయాత్ర చేసిన ఘనుడు మన రాహుల్ గాంధీ అని, ఇస్ దేశ్ మే జితిని ఉనికి ఆవాజి ఉనికి ఉత్పి ఇస్తే దారి అని చెప్పి భారతదేశంలోని వెనుకబడ్డ జాతులను లేపి సంఖ్యాపరంగా మీ వెనకాల మేమున్నామంటూ దారి చూపినటువంటి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు మక్తల్ నియోజకవర్గ ప్రజల తరపున తెలియజస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, రవి కుమార్, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు నియోజకవర్గస్థాయి నాయకులు, కార్యకర్తలు, తద